RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :350 శుక్రవారం , ఏప్రిల్ 17, 2026, పేజీలు -20 వెల :5/-

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

- మిగతా2లో

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ’ మార్క్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

- మిగతా2లో

## మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అనంతరం వీటి పై చర్చ ప్రారంభించగా.. కేంద్రమంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు

- మిగతా2లో



## విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం.

- మిగతా2లో



## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పి కొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17నుంచి 26కు పెరుగు తాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు,

- మిగతా2లో




## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి

- మిగతా2లో



## తేజస్వి సూర్య పై కల్వకుంట్ల కవిత నిప్పులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజన తో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కార్చిచ్చు రేపాయి. ఈ వ్యాఖ్యల పై స్పందిస్తూ మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా తేజస్వి సూర్య

- మిగతా2లో



## తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై బీజేపీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై ఏమాత్రం గౌరవంలేదని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.

- మిగతా2లో



## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు.

- మిగతా2లో



## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండి పడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

- మిగతా2లో



## మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది. ఈ క్రమంలోనే మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. లోక్‌సభ స్థానాలను 50శాతానికి పెంచేందుకు వీటిని తీసుకొచ్చాం. ఈ బిల్లులతో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. లోక్‌సభ స్థానాలు 815కు పెరగడంతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయి. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదు. ఈ మహిళల కోటాలో ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అనంతరం ఈ బిల్లులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించి మూడేళ్ల క్రితం ఇవే చర్చలు జరిగాయి. వాటినే కేంద్రం మళ్లీ చెబుతోంది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు. మహిళా రిజర్వేషన్లను మరింత ఆలస్యం చేయాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు.

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యల పై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి అంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

## తేజస్వి సూర్య పై కల్వకుంట్ల కవిత నిప్పులు..

-మొదటిపేజీ తరువాయి

ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా తేజస్వి సూర్యపై విరుచుకు పడ్డారు. నిండు పార్లమెంట్‌లో తెలంగాణ అస్తిత్వాన్ని, అమరవీరుల త్యాగాల ను కించపరిచేలా మాట్లాడటంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు ఎంత ధైర్యం ఉంటే తెలంగాణ ఏర్పాటును ఒక విద్వేషపూరిత విభజనతో పోలుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన తేజస్వి సూర్య తన ఎంపీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంటే ఒక పోరాటమని, కోట్లాది మంది కలల సాకారమని అటువంటి పవిత్రమైన ఉద్యమాన్ని అగౌరవపరిస్తే ఊరుకో బోమని హెచ్చరించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి బీజేపీ అగ్రనేతలు ఈ వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని కవిత ప్రశ్నించారు. సొంత రాష్ట్రాన్ని అవమానిస్తుంటే అడ్డుకోని వారు పదవుల్లో ఉండటానికి అనర్హులని, తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు ఈరోజు ఎంపీ తేజస్వీ సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటు ందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడలేదని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాదిమంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్య బద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయట పెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు.

# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

-మొదటిపేజీ తరువాయి

రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

-మొదటిపేజీ తరువాయి

మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాకి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిచేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి







**-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు**
**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన**
**-ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ, గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 16: ( తెలంగాణ పత్రిక )

గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం “ఏరైవ్-ఏలైవ్” కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ. 25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన భద్రత మన చేతుల్లోనే హెల్మెట్ ధరించుదాం ప్రాణాలు కాపాడుకుందాం







**-చిన్న తప్పు ప్రాణాలకు ముప్పు**
**-రోడ్డు ప్రమాదాల నివారణకు ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం**
**-పెద్దపల్లి లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన**
**-పాల్గొన్న డీసీపీ రాం రెడ్డి ఏసీపీ గజ్జి కృష్ణ**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక )

హెల్మెట్ అనేది కేవలం చట్టం కోసం కాదు మనకుటుంబం కోసం ధరించాల్సిన రక్షణ కవచం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి. పెద్దపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ఆర్.కె. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా. ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో,పెద్దపల్లి డీసీపీ రాం రెడ్డి ఏసీపీ గజ్జి కృష్ణ సిఐ కె ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ రహదారి భద్రతా నిబంధనలను పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చున్నారు ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్లు, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్టు భారంలా కాకుండా, ప్రాణరక్షణ కవచంలా భావించాలని, రోడ్డు ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాలలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాల వల్ల లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల వాహనం నుండి బయట పడటం వల్ల జరుగుతున్నాయిని ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందని, మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురుచూస్తుందని గుర్తుంచుకోండిహెల్మెట్ వాడకం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలపై ఆయన వివరించారు. వాహనదారులు వాహనపత్రాలు తప్పకుండా కగిలి ఉండాలని ప్రజలు ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవించాలని, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సూచించారు. ఈ నిబంధనల అమలు ద్వారా ప్రతి ఒక్కరి ప్రాణాన్ని కాపాడవచ్చుని తెలిపారు.వాహనదారులు గమ్యం చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోకూడదని. సురక్షితంగా ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని దేశంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏటా 1.8 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు వివిధ అంశాలపై డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒక్క క్షణం అజాగ్రత్త జీవితాంతం తీరని నష్టాన్ని మిగిలిస్తుందని హెచ్చరించారు. వాహనదారులు వేగపరిమితిని పాటించాలని, మొబైల్ ఫోన్లు వాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ‘అలైవ్-అరైవ్’ పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వివరించారు. రోడ్డు భద్రతను పాఠ్యాంశంగా చేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వారికి ప్రోత్సహకాలు అందిస్తామని ప్రకటించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానకే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఎంఏఓలు, ఎస్ ఐ మల్లేష్ ఇతర శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సర్పంచులు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మొగుడంపల్లి మండలంలో Arrive Alive రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఏప్రిల్ 16,

జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు Arrive Alive రోడ్డు భద్రత ప్రచార కార్యక్రమం కింద మొగుడంపల్లి మండల స్థాయి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు మరియు ఉప సర్పంచులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించబడింది.





అంతేకాకుండా, రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అందరూ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ (Road Safety Pledge) చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చిరాగ్‌పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి సూచనలు చేసారు.

# అధికారుల నిర్లక్ష్యమా..?ప్రజలకు ఇది శాపమా..?

**-పట్టణంలోని పలు వీధుల్లో గల రోడ్ల దుస్థితిపై కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన హనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16

జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా నుండి టవర్, టవర్ నుండి గంజి రోడ్డు,కొత్త బస్టాండ్ నుండి పార్కు సందులో గల రోడ్ల దుస్థితి పై ప్రజలు పడుతున్న బాధలపై కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ. పట్టణంలో గల పలు వీధుల్లో గత 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లే ఉన్నాయి కానీ ప్రజా ప్రతినిధులు అధిక నిధులు తీసుకువస్తున్నాము జగిత్యాల అభివృద్ధి పథంలో ముందంజలో ఉంది అని గొప్పలు చెప్తున్నారు కానీ అభివృద్ధి మాత్రం కనబడడం లేదని అని అన్నారు. ప్రజలు ఈ రోడ్ల మీద బండ్లు నడుపలేక సందులు వెతుక్కోని వెళ్ళే పరిస్థితి ఉంది అని ఇప్పటికైనా వందల కోట్ల ఖర్చు చేసాము అని చెప్తున్నా ప్రజా ప్రతినిధులు కేవలం రోడ్డుకు 15 లక్షలు వేసుకున్న 45 లక్షలతొ రోడ్లు వేసుకోవచ్చు అని ,ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరిచి ఈ రోడ్లకు ఇరుప్రక్కల డ్రైనేజీ నిర్మాణం, సి సి రోడ్లు మాత్రమే వేయాలని పట్టణ ప్రజల అభిప్రాయం అని ఈ సందర్భంగా జయ శ్రీ తెలియజేశారు.



## పాలమాకులలో చలివేంద్రాన్ని ప్రారంభించిన

# సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్



-రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ప్రారంభించారు. జాతీయ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహన రాకపోకలు జరుగుతాయి. ఎండ వేడి తీవ్ర రూపం దాల్చడంతో అటుగా వెళ్లే వాహనదారులు పాదచారులు చల్లటిని నీటిని సేకరించి వెళ్లాలని సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉదయం సాయంత్రం వేళలో ప్రయాణాలు చేయాలని పనులకు వెళ్లేవారు కూడా ఎండ వేడిమి నుండి ఆరోగ్యం కాపాడుకునేందుకు దుపట్టా ధరించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని,తప్పకుండ తగు మోతాదులో త్రాగు నీరుని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిల్లులు రాలేదని పాఠశాలకు తాళం వేసిన మాజీ సర్పంచ్



ఇల్లంతకుంట ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలో రెండు తరగతి గదులు, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు సంబంధించిన సుమారు ?22 లక్షల బిల్లులు విడుదల కాలేదని ఆరోపణల నేపథ్యంలో, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహారెడ్డి పాఠశాలకు తాళం వేసిన ఘటన చోటుచేసుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## గామిడి చంద్రపాల్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు

**-మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 16:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన గామిడి చంద్రపాల్ రెడ్డి (78) అనారోగ్య సమస్యల కారణంగా బుధవారం రాత్రి ఆయన మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చేరుకొని చంద్రపాల్ రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, పాలుట్ల బాబయ్య, దానవత్ చిట్టిబాబు నాయక్, మోసిన్ అలీ, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, గ్రామ సర్పంచ్ కూరెళ్ళ వెంకటాచారి, చిర్ర మల్లయ్య, స్పృహధర్ రెడ్డి, చొక్కారావు, ఇంద్రారెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి

-రోడ్డు భద్రతలపై అవగాహన

-ఎస్సై సుదీర్ రావు

రాయికల్ మండల ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక):



ప్రజలు, ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించిక్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుదీర్ రావు అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్, వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియోగించాలని సూచించారు. పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు.అనంతరం ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, కౌన్సిలర్ భూక్యా రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్,సాయి, ఏఎస్ఐ సైఫోద్దీన్, పోలీస్ సిబ్బంది, యువకులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై అడ్డంగా స్తంభాలు.. అధికారుల పరిశీలన



చందూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16

చందూరు మున్సిపాలిటీలో ప్రధాన రహదారి పై విద్యుత్ స్తంభాలు (జుశ్రీవఱ్షీతీఱషఎ్ాశీశ్రీవం) అడ్డంగా ఉండటం వలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, వాటి తొలగింపుకు సంబంధించిన విషయమై సమగ్ర పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ డా,, కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం , వైస్ చైర్పర్సన్ భూతరాజు దాశరథ, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ , వార్డ్ ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ ఏ ఈ లైన్ మెన్ కలిసి ప్రధాన రహదారిపై పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న భవనాల యజమానులకు ఒక వారం లోపు ఆ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని స్పష్టంగా సూచించారు. గడువులోపు తొలగించని యెడల మున్సిపల్ చట్టాల ప్రకారం మున్సిపల్ కార్యాలయం ద్వారా వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే, ప్రజల భద్రత సౌకర్యం దృష్ట్యా ఈ చర్యలు చేపడుతున్నామని, అందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు జాగ్రత్తగా గమనించి, సూచనలను పాటించాలని కోరుతున్నారు.

# నిప్పుల కొలిమిగా మారిన వీణవంక పది నిమిషాల్లోనే పరేషాన్

-బేజారై హాస్పిటల్లో చేరుతున్న జనం

-ముందస్తు చర్యలు చేపట్టని చల్లూరు, వీణవంక పిహెచ్సి వైద్యులు..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 16 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండలం వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ, గురువారం రికార్డ్ స్థాయిలో 45 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణ మానవులు పని నిమిత్తం బయటికి వెళ్లే ప్రజలు పది నిమిషాలలో ఎండలో ఉంటే పరిషానై,బేజారై డిహైడ్రేషన్ లోనై, ప్రవేట్ హాస్పటల్లో చేరుతూ వైద్యం చేసుకునే పరిస్థితులు దాపరిస్తున్నాయి. వీణవంక, చల్లూరు పి హెచ్ సి పరిధిలో కిందిస్థాయి సిబ్బంది అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ పిహెచ్ వైద్యులు ముందస్తు ప్రణాళిక లేక ఎండలు తీవ్రతరంగా పెరిగిన, మానవాళి సంరక్షణకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. గతంలో పనిచేసిన డాక్టర్లు ప్రతి సీజన్ కు సంబంధించిన ప్రణాళికను ముందే ఆలోచించి, రోగుల పట్ల అనువుగా ఉండేవారని, ప్రస్తుత పిహెచ్సి వైద్యులు తమ ఇష్టారాజంగా వ్యవహరిస్తూ, వడదెబ్బ దాటికి విలువలాడుతున్న జనాన్ని పక్కకు వదిలేసి, ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాం చేయకుండా, కేవలం తూ..తూ.. మంత్రంగా పిహెచ్సి కి వచ్చే రోగులతో కాలం గడపడం విడ్డూరంగా ఉంది. వీణవంక మండల కేంద్రంలో పి హెచ్ సి లో సరిపడా వైద్య సదుపాయలు లేదని, వైద్య సదుపాయం ఉన్న నిష్ణాతులైన వైద్యులు లేరని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నిష్ణాతులైన వైద్య సిబ్బందిని నియమించి, ఎండాకాలంలో సంరక్షణ చర్య చేపట్టి, పేదలకు వైద్య సదుపాయం అందించి మండల ప్రజలను ఆదుకోవాలని రోగులు వేడుకుంటున్నారు.

# అరైవ్ అలైవ్ ప్రచారంలో డ్రైవర్లకు అవగాహన

- గాయత్రి నర్సింగ్ హోమ్ లో ఆరోగ్య పరీక్షలు నిర్వహణ

ఆత్మకూరు, ఏప్రిల్ 16: (తెలంగాణ పత్రిక):






ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రహదారి భద్రతా ప్రచార కార్యక్రమం నాలుగో రోజు గురువారం ఆత్మకూరు సిఐ సంతోష్ నేతృత్వంలో దామెర మండలం దుర్గంపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా. ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గాయత్రి నర్సింగ్ హోంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. గాయత్రి నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ వెంకట రాములు డ్రైవర్లకు కంటి పరీక్షలు సహా పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా రోడ్డు భద్రతలో ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ వివేక్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు డ్రైవర్లు పాల్గొన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సిఐ సంతోష్ తెలిపారు.

# ఇల్లంతకుంట లో మండల స్థాయి ప్రజాపాలనా పగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం

ఇల్లంతకుంట ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో గురువారం మండల స్థాయి ప్రజాపాలనా--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలను వేగవంతంగా అమలు చేయడానికి 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడంలో ప్రజాపాలనా విధానాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేయాలని అధికారులకు సూచించారు.అలాగే సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అంగన్వాడి నిర్వాహకులు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ వినియోగంపై డెమో ఇచ్చారు. రైతులకు డ్రోన్లు కిరాయికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాలు చేపడుతున్న వ్యాపారాలను ప్రదర్శించారు. మూడు నెలల రేషన్ బియ్యాన్ని కలెక్టర్కు ప్రతీకాత్మకంగా అందజేశారు. అదేవిధంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడి రాజు, ఎమ్మార్వో సురేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# శ్రీగాథ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

-లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేసిన నాయకులు

-అతి త్వరలో లక్ష మందికి కొత్త పింఛన్లు

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు లబ్ధిదారులకు గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులలో కల్వకుంట్ల నర్సింగరావుకు 60000 రాజవ్వకు 23,500 గౌరనేని చంద్రకళకు 7, 000 జి రాజవ్వ కు 20వేల రూపాయలు మంజూరు అయ్యాయని పర్శ హన్మాండ్లు తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుంది అన్నారు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,పది లక్షల రూపాయల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ల లో ఆరోగ్యశ్రీ పథకము ఈప్రభుత్వం అమలు చేస్తుందని దీన్ని అట్టడుగు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని పర్శ హన్మాండ్లు ప్రజలకు పిలుపునిచ్చారు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యము, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు, ఎంతో కాలం ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్స్ కూడా ఈ ప్రభుత్వము లక్ష మందికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నదని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర నరసింహులు, సుద్దాల రాజమణి మల్లేశం, నాయకులు బందెల ప్రదీప్, పర్శ శ్రీనివాస్, తొండ్ల స్వామి, గౌరీనేని శ్రావణరావు , గొట్టెముకుల బాలయ్య,గౌరీనేని నరసింగరావు, కత్తుల బాబు, బందెల నరేష్, కల్వకుంట్ల నర్సింగరావు, కల్వకుంట్ల హనుమంతరావు, వేముల రమేష్ గౌడ్, వేముల ప్రశాంత్ గౌడ్, కల్వకుంట్ల హనుమంతరావు, కల్వకుంట వెంకటరావు, భీనవేని శ్రీకాంత్ యాదవ్, గొట్టిముక్కుల భూమలింగం, పర్శ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరుసడ్ల సదానందం నియామకం

హనుమకొండ,ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):





తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరుసడ్ల సదానందంను నియమించారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, జిల్లా అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, జిల్లా అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల హక్కులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఉద్యమకారుల సంక్షేమం కోసం ఫోరం తరఫున శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించండి

**-ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టండి**
**-ప్లాస్టిక్ ను నివారించే ప్రయత్నం చేయండి**
**-జనగామ జిల్లా పరిషత్ సీఈవో రంగారావు**

దేవరుప్పుల, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):





ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి వాటిని తీర్మానించి పంపాలని జనగామ జిల్లా పరిషత్ సీఈవో రంగారావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం దేవరుప్పుల మండల సభ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇన్చార్జ్ ఎంపీడీవో పారిపెల్లి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా జడ్పీ సీఈవో రంగారావు హాజరయ్యారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా పలు శాఖల అధికారులు ఆయా గ్రామాల లోని సమస్యల నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను మండలంలో పరిష్కరించుకుందామని, మండలంలో పరిష్కారం కానీ సమస్యను జిల్లాలో, జిల్లాలో కాని సమస్యను రాష్ట్రంలో పరిష్కరించుకుందామన్నారు. ప్రాధాన్యతతో కూడుకున్న పనులను మొదటగా గుర్తించి తీర్మానించుకోవాలన్నారు. అట్టి పనులను వెంటనే తనకు పంపిస్తే జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపుతానన్నారు. రానున్న వర్షాకాలం లో ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంట్లో ఒక ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రమాదకరమైన జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని అందువల్ల ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత మేరకు తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని 32 గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్పెషల్ ఆఫీసర్ శివకృష్ణ ఠాకూర్, తహసిల్దార్ అష్ఫాక్ అహ్మద్, ఎంఈఓ గుంటిపల్లి కళావతి,విద్యుత్ ఏఈలు నరసింహారెడ్డి, నరసింహులు, ఈజీఎస్ ఏపీవో మోహన్, ఐకెపి ఎపిఎం సత్యనారాయణ, మిషన్ భగీరథ ఏఈ మానస, ఏవో దివ్య, ఎస్ ఐ సృజన్ కుమార్, పశు వైద్యాధికారులు స్వర్ణ శిల్ప, సింధు ప్రియ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వడ్లకొండ సావిత్రి, శ్రీదేవి, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, పలు శాఖల అధికారులు, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సీసీలు, సిఏలు, అంగన్వాడీ టీచర్లు, తహసిల్, మండల పరిషత్,ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకులో

**-ఆధార్ దందా.. అక్రమంగా అండ**
**-ఫస్ట్ టైం ఆధార్ కార్డ్ దించేటప్పుడు 150 నుంచి 200 దాకా పైసలు వసూల్**

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక)




పాపన్నపేట లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధార్ సెంటర్ వ్యక్తి అనేది 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య. ఫస్ట్ ఆధార్ కార్డ్ దించేటప్పుడు ఒక్క రూపాయి కూడా డబ్బులు చెల్లించొద్దు కానీ ఈ ఆధార్ సెంటర్ లో 200 నుంచి 500 వరకు వసూలు చేస్తున్నారు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడీఏఐ) ఈ సేకరించిన వివరాల ఆధారంగా ప్రతి వ్యక్తికి ఆధార్ జారీ చేస్తుంది. అలాంటి ఆధార్ కార్డు నమోదు లో దందా ను సాగిస్తూ నిర్వహకులు లక్షల రూపాయాలు దండుకుంటున్నారు. నిబంధనలను అతిక్రమించి ఆధార్ కార్డులో వివరాలను నమోదు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం తో నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే ఆధార్ లో చేర్పులు ,మార్పులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో ఒక్కరి నుంచి వేల రూపాయాలు వసూళ్లు చేస్తున్నారు. ఆధార్ సెంటర్ అక్రమాలు ఆధార్ సెంటర్లో. ఆధార్ కార్డులో ముఖ్యంగా పేరు నమోదు తప్పు ఒప్పులు ,జనన తేదీ నమోదు ,అడ్రస్ మార్పులు ,వేలి ముద్రల నమోదు ,ఫోటో మార్పులు చేయనున్నారు. వీటి నమోదుకు సరియగు పత్రాలు ఉంటే నే ఆన్ లైన్ ప్రక్రియ అవుతుంది. ఈ నిబంధనలతో సంబంధిత సర్టిఫికేట్లను స్కాన్ చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటి కోసం రూ. 100 నుండి 200 వరకు వసూళ్లు చేస్తున్నారు. ఆధార్ సెంటర్ల నిర్వహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందుటకు వయస్సు నిబంధన పెట్టింది బ్యాంకు మేనేజర్ ఇంత అక్రమాలు జరుగుతున్న బ్యాంకు మేనేజర్ మాత్రం ఏమి పట్టించుకోనట్టు వ్యవహరిస్తున్నాడు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గల ఆధార్ సెంటర్ ఎంత బాగోతం జరుగుతున్న అసలు నాకు తెలవదు అని ఆధార్ ఫాముల మీద మాత్రం సంతకాలు చేస్తున్నారు కలెక్టర్ మేడం మీరైనా అవినీతిని అరికట్టరా.. పాపన్నపేట లోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు లోని ఆధార్ సెంటర్ లో అక్రమ వసూళ్ల పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న వసూళ్లపై స్థానిక అధికారులు కనీసం పట్టించుకోవటం లేదు. పాపన్నపేటలోని ఆధార్ సెంటర్ అవినీతి పై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు బహిర్గతమవుతాయి. నిరుపేదల నుంచి ఆధార్ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు కలెక్టర్ ముక్కుతాడు వేయాలని స్థానికులు కోరుతున్నారు"

# అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం





ముధోల్: 15ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు అధికారులతో మండల స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల మండల స్థాయి అధికారులు శాఖల వారిగా నివేదికలను, వారు అందిస్తున్న సేవలు నిర్వహిస్తున్న విధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతిష్టాత్మకంగా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్థానిక సమస్యలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మైనర్లు వాహనాలు నడపకూడదని జరిగే పరిణామాల గురించి తెలియజేశారు. ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను గురించి వివరించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేటట్టు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఇ శ్రీకాంత్ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై, మిషన్ భగీరథ ఏ ఈ లకు సర్పంచులు ఫోన్లు చేస్తే ఎలాంటి స్పందన ఇవ్వకపోవడంతో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై బిట్ల పెర్సిస్, మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి, ఏవో రచన, ఆయా శాఖల అధికారులు, సర్పంచు లు,నాయకులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లిన ప్రైవేటు బస్సు తప్పిన పెను ప్రమాదం

మాడుగులపల్లి//నల్గొండ//ఏప్రిల్ 16:(తెలంగాణ పత్రిక):-




నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన సంఘటన మాడుగులపల్లి లో చోటు చేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళ్ళగా తమిళనాడులోని అరుణాచలం నుండి హైదరాబాదు వైపు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు అద్దంకి - నార్కెట్పల్లి జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పైకి దూసుకెళ్లింది. అయొక్క ప్రమాద సమయంలో బస్సులో ముగ్గురు చిన్న పిల్లలతో సహా మొత్తం 21 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తుంది బస్సు ఒక్కసారిగా డివైడర్ను ఢీకొట్టడంతో ప్రయాణికులు అందరూ భయాందోళనకు గురయ్యారు అయితే అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు ప్రయాణికులను మరో వాహనంలో హైదరాబాద్కు పంపించే ఏర్పాటు చేశారు హైవేపై నిలిచిపోయిన బస్సును తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

# రహదారి భద్రతకు కంటిచూపే రక్ష

**-ఎస్సై టి.వి.ఆర్ సూరి**

మంగపేట, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):



రహదారి ప్రమాదాల రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా మంగపేట పోలీసులు ముందడుగు వేశారు. సురక్షిత ప్రయాణానికి కంటి చూపు అత్యంత ప్రధానమని చాటిచెబుతూ, ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగపేట ఎస్ఐ టి.వి.ఆర్. సూరి మరియు సెకండ్ ఎస్ఐ శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం '99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 'అరైవ్ – అలైవ్' ఉద్యమంలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ శిబిరంలో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు పాఠశాల బస్సు డ్రైవర్లకు వైద్యులు డాక్టర్ తరుణ్, డాక్టర్ అఖిల పర్యవేక్షణలో కంటి నిపుణులు దిలీప్ క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు మందగించిన వారికి తగిన సూచనలు చేయడంతో పాటు, అవసరమైన వారికి మందులను కూడా సూచించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ టి.వి.ఆర్. సూరి మాట్లాడుతూ, డ్రైవర్ల చిన్నపాటి నిర్లక్ష్యం లేదా చూపు లోపం వల్ల జరిగే ప్రమాదాల కారణంగా వందల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక డ్రైవర్ సురక్షితంగా ఇంటికి చేరితేనే ఆ కుటుంబం బాగుంటుందని, వాహనం నడిపే వ్యక్తి శారీరక దృఢత్వంతో పాటు కంటి చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఆరు నెలలకోసారి డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, కళ్లజోడు అవసరమైన వారు మొహమాట పడకుండా వాటిని వాడాలని హితవు పలికారు. ఇదే సమయంలో డ్రైవర్ల వద్ద ఉండాల్సిన డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వంటి కీలక పత్రాలను కూడా పోలీసులు తనిఖీ చేశారు. చట్టపరమైన నిబంధనలు పాటించడం బాధ్యతాయుతమైన పౌరుల లక్షణమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని కోరారు. పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమం డ్రైవర్లలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు భారీ సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికీ సమన్వయంతో పనిచేయాలి

**-డీఎల్ పివో సురేష్ బాబు**



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 16:(తెలంగాణ పత్రిక)

గ్రామాల అభివృద్ధికీ అధికారులు,నూతన సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని డిఎల్ పివో సురేష్ బాబు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విద్యుత్,నీటి సమస్యలు పరిష్కరించాలని సర్పంచులు అధికారులను కోరారు. వివిధ శాఖల అధికారులు శాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల అజెండాను చదివి వినిపించారు. అరైవ్ – అలైవ్ లో భాగంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులు గ్రామ ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించి,రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాహనాల పెండింగ్ చలానాలు చెల్లించాల్సిందే: ఎస్ఐ సురేష్

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 16.



వాహనాలకు పెండింగ్ చాలానాలను చెల్లించాలని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు. గురువారం పినపాక మండలం ,సీతారాంపురం గ్రామం వద్ద ఎస్ఐ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి పెండింగ్ చలానాలను ఆన్లైన్ ద్వారా పరిశీలన చేస్తున్నారు. పెండింగ్ చలనాలు ఉంటే వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని, వాహన ధ్రువ పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి వాహనదారుడు పాటించాలని ఇవి ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడతాయని, వాహన వేద పరిమితిని అదుపులో ఉంచుకోవడం మొబైల్ ఫోన్ ఉపయోగించుకుంటూ ప్రయాణం చేయవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మయ్య, సుభాష్, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్లను వెంటనే ఎత్తివేయాలి

**-బహుజన సమాజ్ పార్టీ నేత కురిమెళ్ళ శంకర్ డిమాండ్**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 16(తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో కొనసాగుతున్న మద్యం సిండికేట్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు కురిమెళ్ళ శంకర్ డిమాండ్ చేశారు. ఈ సిండికేట్ల కారణంగా మద్యం ధరలు అదుపు తప్పి, పేద మరియు మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం విక్రయాల్లో కొద్దిమంది ఆధిపత్యం చెలాయించడం వల్ల పారదర్శకత లేకుండా పోయిందని, సాధారణ వ్యాపారులకు అవకాశాలు దూరమవుతున్నాయని పేర్కొన్నారు. అధికారిక ధరలకంటే ఎక్కువగా వసూలు చేయడం, బిల్లులు ఇవ్వకుండా అదనపు డబ్బులు తీసుకోవడం వంటి అక్రమాలు విస్తరిస్తున్నాయని ఆరోపించారు. ఇక నాసిరకం మద్యం చలామణి పెరుగుతుండటం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని శంకర్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలు యువతను చెడు అలవాట్లకు గురిచేస్తున్నాయని, కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మద్యం సిండికేట్లను ఎత్తివేసి, పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మద్యం సిండికేట్ల నిర్మూలనతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, లేకపోతే పేద ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందని కురిమెళ్ళ శంకర్ హెచ్చరించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన గీల కత్తుల కిరణ్ గౌడ్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందచేసిన కల్లు గీత కార్మిక సంఘం



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16:

మండలంలోని శివాపురం శివారు గోగుపల్లి గ్రామానికి చెందిన గిలకత్తుల కిరణ్ గౌడ్, అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సంఘం గ్రూప్లో పెట్టగా కల్లుగీత బంధువులు ఇచ్చిన విరాళాలతో 50 కిలోల బియ్యం తీసుకొని ఆ కుటుంబానికి అందజేసి పరామర్శించటం జరిగింది. . ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాటి నవీన్ గౌడ్, చిక్కా అశోక్ గౌడ్, మండల నాయకులు మెరుగు రఘు గౌడు, మాట్లాడుతూ కిరణ్ గౌడ్, మృతి సంఘానికి తీరనిలోటని అన్నారు. ఆయన కుటుంబానికి సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పల వెంకన్నగౌడ్, బాలికొండ నారాయణ గౌడ్, కప్పల అశోక్ గౌడ్, బుడిగ శీనుగౌడ్ ,తాటి కృష్ణ గౌడ్, ఊరుగొండ రమేష్ గౌడ్, కప్పల నవీన్ గౌడ్, ల తో పాటు 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## బృందావన్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16

ఇటీవల కాలంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బృందావనం బ్రిడ్జి మలుపు ప్రదేశాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వాహనదారులు రోడ్డు ప్రమాదాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆర్&బి అధికారులు, సంభంధిత పోలీస్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. బృందావన్ బ్రిడ్జి టర్నింగ్ పాయింట్ వద్ద భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నందున, అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు. కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా, ఖమ్మం నుండి కొత్తగూడెం వైపుగా ప్రయాణించే వాహనదారులు ఇట్టి మూల మలుపు వద్ద తమ వాహనాల వేగాన్ని తగ్గించుకునే విధంగా చర్యలు చేపడతామని అక్కడ ఉన్న అధికారులు ఎస్పీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఆర్&బి ఈ నాగేశ్వరరావు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ప్రజాపాలనా--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో గురువారం మండల స్థాయి ప్రజాపాలనా--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించగా అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలను వేగవంతంగా అమలు చేయడానికి 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కీలకమని పేర్కొన్నారు ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడంలో ప్రజాపాలనా విధానాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేయాలని అలాగే సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు అంగన్వాడి నిర్వాహకులు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ వినియోగంపై డెమో ఇచ్చారు. రైతులకు డ్రోన్లు కిరాయికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాలు చేపడుతున్న వ్యాపారాలను ప్రదర్శించారు ఎస్సై అనిల్ కుమార్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు ఎంపీడీవో వివరిస్తూ మండలంలోని 13,385 మంది రైతులు రైతు భరోసా ద్వారా 4838 మంది రైతులు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందారని తెలిపారు సన్న బియ్యం పండించే 285 మంది రైతులకు బోనస్ ను జమ చేసిందని అన్నారు 8327 మంది మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ ద్వారా 398 సంఘాలకు 36 కోట్ల 98 లక్షల రూపాయల రుణాలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిందని వడ్డీ లేని రుణాల కింద 2 893 మందికి 3 కోట్ల 32 లక్షల 70 వేల 728 రూపాయలను మంజూరు చేసిందని అన్నారు నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 445 ఇందిరమ్మ ఇళ్ళను గృహ జ్యోతి పథకం కింద 8165 కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది సామాజిక భద్రతలో భాగంగా చేయూత పెన్షన్ల ద్వారా 11 199 మంది లబ్ధిదారులు లబ్ధి పొందారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా 285 మంది పొందారని కొత్తగా1852 మందికి రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు 15,841 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి తేజావత్ హనుమంత్ నాయక్ స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి ఎస్సై అనిల్ కుమార్ మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మండల విద్యాధికారి అభినయ్ మండల పంచాయతీ అధికారి సుధాకర్ మండల విద్యాధికారి గంగారాం హౌసింగ్ ఏఈ భవ్య ఏపీఓ అరుణ ఏపీఎం జయసుధ సిహెచ్ఓ రమేష్ వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సమర్థవంతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు





**-ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం**
**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16:

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని , పదవ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని, దివ్యాంగుల విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'మండల సభ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులు స్వయంగా వారి మాటలలోనే అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత, మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు. గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు. రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు. ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ, తాసిల్దార్, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల మొదటిఅదనపు సెషన్స్ జడ్జి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16

కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో జగిత్యాల మొదటి అదనపు సెషన్స్ జడ్జి సి.సునీత రవీందర్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేదమంత్రాలతో జడ్జి దంపతులను ఆహ్వానించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి సాక్షిగా జడ్జి తన బాధ్యతలను స్వీకరించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ స్థానాచారి కపిందర్ జడ్జి దంపతులకు శేషవస్త్రం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, స్థానిక ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ రమణారెడ్డి, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తనను సస్పెండ్ చేసి ఉద్యమకారులను అవమానించారు

-ఉద్యమకారులను సస్పెండ్ చేసే అధికారం గ్రామ శాఖకు లేదు
-సస్పెన్షన్ అధికారం పై స్పష్టత కోరిన సుధాకర్

దేవరుప్పుల, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉద్యమకారులను పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం గ్రామ స్థాయి నాయకత్వానికి లేదని కత్తుల సుధాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తనను సస్పెండ్ చేసి ఉద్యమకారులను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నియమావళి ప్రకారం, ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం మండల, జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కమిటీలకే ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో వ్యక్తిగత విభేదాల ఆధారంగా కార్యకర్తలపై చర్యలు తీసుకోవడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అన్నారు. గ్రామ అధ్యక్షుడు లేదా కొందరు నాయకులు తమ వ్యక్తిగత అహంకారంతో, అసహనంతో కార్యకర్తలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం చట్టబద్ధం కాదని, అలాంటి నిర్ణయాలకు ఎలాంటి అధికారబలం ఉండదని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు పార్టీ క్రమశిక్షణను దెబ్బతీయడమే కాకుండా, కార్యకర్తల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని తెలిపారు. ఈ వ్యవహారాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరిస్తూ, పార్టీని నిర్మించినవారు కార్యకర్తలేనని, వారిని అవమానించడం అంటే పార్టీ పునాదులను దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన జీవిత ధ్యేయమని స్పష్టం చేసిన సుధాకర్, ప్రజల డబ్బు, గ్రామ నిధుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరిగినా ప్రశ్నిస్తానని, ఎంతటి ఒత్తిడి వచ్చినా వెనక్కి తగ్గనని ధైర్యంగా ప్రకటించారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, తాటిపల్లి మహేష్‌లపై వచ్చిన నిధుల దుర్వినియోగ ఆరోపణలు ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఒక్కరోజైనా పాల్గొనని వారు నేడు నాయకులమంటూ తిరుగుతుండగా, నిజంగా కష్టపడ్డ కార్యకర్తలు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కింది స్థాయి నాయకుల గౌరవాన్ని కాపాడాలని, వారికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తాను దళిత వర్గానికి చెందిన నాయకుడిగా ఉన్నందుకే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపిస్తూ, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయం కోసం మాట్లాడితే అణగదొక్కాలని చూస్తున్నార న్నారు. కానీ ఇది ఒక్క కత్తుల సుధాకర్ పోరాటం కాదనీ ప్రతి కార్యకర్త గౌరవం కోసం జరుగుతున్న పోరాటం అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల కోసం, నిజం కోసం నా పోరాటం కొనసాగుతుందన్నారు. కింది



స్థాయి నాయకులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గను అని సుధాకర్ హెచ్చరించారు. ఇదే సందర్భంగా, పార్టీ పట్ల అసంతృప్తితో ఉన్న కార్యకర్తలందరూ తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. తమందరికీ జరుగుతున్న అన్యాయాన్ని ఒక వేదికపైకి తీసుకువచ్చి, పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి







-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్‌అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి



సంవత్సరం మోడల్ గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షితమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి , అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16

మేడిపెల్లి మండలంలోని పి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం,సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు.

మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని



సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు.జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మేడి పెల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, తహసీల్దార్ మునిందర్, ఎంపీడీవో గంగాధర్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదో రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ పీస్ రేట్ కార్మికుల సమ్మె



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 16:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె గురువారం తొమ్మిదవ రోజు చేరింది. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు భహిష్కరించి విద్యుత్తు డివిజన్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ మిర్యాలగూడ కార్యదర్శి నర్సింగ్ రాము అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ఎపిఎస్ ఇ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలిబ్ సాబ్, ఆనంద్, లలిత, సరిత, ఈ కార్యక్రమంలో 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షులు షఫీ ఖాన్, 327 కార్యదర్శి రాజేశ్వరరావు, అధ్యక్షులు వై . ఆంజనేయులు, కార్యదర్శి సైదులు, మైనారిటీ సంఘం అధ్యక్షులు ఎండి రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ కమిటీలో తెలంగాణ నేతలకు ప్రాధాన్యత

-తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 16:(తెలంగాణ పత్రిక):-



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీ లో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాబు మరియు తెలంగాణ శాఖ పెద్దపీట వేసినందుకు పోలిట్ బ్యూరో సభ్యులుగా బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధిగా నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, చోటు కల్పించినందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. ప్రాధాన్యం పొందిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ పూర్వము దిశగా అడుగులు వేస్తుంది అనడానికి ఇది మొదలు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకునే సందర్భం అన్నారు. అదినాయకత్వం ఇచ్చిన ఉత్సాహంతో రెట్టింపు కష్టంతో తెలంగాణలో పసుపు జెండా రెపరెపలాడే వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కృషి చేస్తానన్నారు ముఖ్యంగా తెలంగాణలో నిఖాస్పైన తెలుగుదేశం పార్టీ నాయకులు నీతి నిజాయితీ తో పని చేస్తున్న వారికి అత్యున్నత స్థానం కల్పించినందుకు నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియచేసారు.

## రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై అవగాహన

-డ్రైవర్లకు కంటి అద్దాలు పంపిణీ
-వెల్దుర్తి ఎస్ఐ రాజు



వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి ఆరైవ్, ఆ లైవ్ 4 విడత కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రోడ్డు భద్రత పై ఎస్సై రాజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో ఉమాదేవి గౌరవ సర్పంచులు మండల అన్ని శాఖల అధికారుల కు రోడ్డు భద్రత చర్యలపై ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ, అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎస్ఐ రాజు తెలియ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ఆటో, స్కూల్ బస్, డ్రైవర్లకు మరియు వృద్ధులకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించి సుమారు వందమందికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రజలు చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా వారికి సూచించడం జరిగిందిఈ కార్యక్రమంలో వెల్దుర్తి వైద్యాధికారి డాక్టర్ శిరీష ,ఏ ఈ పెంటయ్య నాయక్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం



వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 16 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పథకాలపై విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమం మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఎంపీడీవో ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి మండల విద్యాధికారి వైద్య అధికారి పోలీస్ శాఖ గృహ నిర్మాణ శాఖ యువజన సంఘాలు రైతు సంఘాలు గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు. అభివృద్ధి పనులను జరగబోయే పనుల గురించి వివరించారు. వేసవి కాలంలో ఏర్పడే నీటి సమస్య గురించి చర్చించారు. విద్యుత్తు సమస్యలపై ఏఈ పెంటయ్య నాయక్ తగు చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం స్థానిక సమస్యలు అభివృద్ధి ప్రాధాన్యతను గుర్తించి మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారి శ్రీకాంత్ విద్యుత్ ఏఈ పెంటైన ఎస్సై రాజు వైద్యాధికారి శీర్ష ఏపీఎం రాజు హౌసింగ్ ఎఇ కార్కేయ ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## గురువుని కలిసిన ఆనందంలో ఎమ్మెల్యే పాయం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన విద్యా వయసులో ప్రభుత్వ పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయుడిగా బోధించిన గురువు ఎర్రాప్రగడ రామమూర్తి గృహానికి స్వయంగా వెళ్లి గురువారం సందర్శించారు. గురువుల పట్ల గౌరవం ఎంత ముఖ్యమో ఈ సంఘటన మండల ప్రజలకు చాటిచెప్పింది. తన ఇంటికి వచ్చిన శిష్యుడిని రామమూర్తి పుష్పగుచ్ఛంతో స్వాగతించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువుగారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, రానున్న మే 10న నిర్వహించనున్న రామమూర్తి రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. చాలా కాలం తర్వాత గురువుగారిని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ ఘటన గ్రామంలో మంచి సందేశాన్ని ఇచ్చింది. గురువుల పట్ల గౌరవం ఎప్పటికీ తగ్గకూడదని, ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించుకోవాలని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## 'రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు'



సదాశివనగర్, ఏప్రిల్16(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్,సీడీసీ చైర్మన్ ఈర్షదుద్దీన్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల్లో రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని,రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, సీఈఓ విగ్నేష్ గౌడ్, సర్పంచ్ శిరీషరవి, మాజీ విండో చైర్మన్ కమలాకర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, నాయకులు గంగారెడ్డి, జైపాల్ రెడ్డి,బాల్ రెడ్డి, డాకయ్య, నర్సారెడ్డి, దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి ప్రజలకు సత్వరమే సేవలు అందించాలి





నర్సంపేట ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నందు..చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ & కమిషనర్ కాటం భాస్కర్ అధ్యక్షతన మున్సిపల్ స్థాయి సమావేశం..ముఖ్య అతిథులుగా పాల్గొన్న అదనపు కలెక్టర్ వై వి గణేష్ & ఏసిపి రవీందర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ప్రవేశపెడతున సంక్షేమ పథకాలును,అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నేరుగా చేర్చడమే లక్ష్యంగా ప్రజల వద్దకే పాలన తీసుకువెళ్లే విధంగా ప్రణాళికను రూపొందించడం జరిగింది.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులును ఆదేశించారు. .మున్సిపల్ కార్యాలయాల్లో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి, ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని తెలిపారు, కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నామని, అధికారుల పనితీరును నిశితంగా గమనిస్తామని వారు అన్నారు. పట్టణంలో పారిశుధ్య పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,చెత్త సేకరణ మురుగు కాల్వల శుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని శానిటైజేషన్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు..మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతునం అని, పారిశుధ్య కార్యక్రమాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం అని అన్నారు. వేసవికాలం దృష్ట్యా వార్డుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకుంటామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఎటువంటి వివక్ష లేకుండా, పారదర్శకంగా అందించడమే తమ లక్ష్యం అని తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు పట్టణ ప్రజల సహకారంతో మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు..అనంతరం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎసిపి రవీందర్ రెడ్డి రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులకు కోరారు..రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని, సురక్షిత ప్రయాణం చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ముష్కె శ్రీనివాస్,ఎస్సై గూడ అరుణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్స్ బత్తిని రాజేందర్, మాదాసి రవి, ముత్తినేని వెంకన్న, ఎలకంటి విజయ్, హన్మకొండ శ్రీధర్,శివరాత్రి స్వామి,ఏవూరి శ్రీనివాస్ రెడ్డి, బాణాల ప్రసన్న, పొన్నాల మనిషా, వేముల సంధ్య, కొంపల్లి వీణ, దొంగల రజిత, శ్రీరామోజు రోజా రాణి,కొత్తకొండ మేఘన, ఇస్లావత్ రామ,ములకల వినోద, జూలూరి రోజా రాణి,మండల శ్రీదేవి, దోమ్మటి రమ్య,బూస శిరీష, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ అధికారిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన లక్ష్యాలను ప్రజల్లో తీసుకెళ్లండి







-కలెక్టర్ ఆసీస్ సాంగ్వన్

కామారెడ్డి, ఏప్రిల్16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డిజిల్లా సదాశివనగర్ మండలంలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై,జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్,ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని ,ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు,ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు,గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ చొరవతో త్వరలో మండలానికి ఆర్టిసి బస్ రానున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గిరి, డిఆర్డిఓ సురేందర్,ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్,డిఎంహెచ్ఓ రవీందర్ గౌడ్,తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,సర్పంచ్ శిరీషరవి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్,సిడిసి చైర్మన్ ఇర్షాద్,వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

-మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలి

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతువ్యతిరేక విధానాలను విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలకు వరి ధాన్యాన్ని తెచ్చి 20 రోజులు కావస్తున్న నేటికి ధాన్యానికి కాంటాలు వేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కాంటాలు వేయాలన్నారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని



ఆయన అన్నారు. మే 1న జరిగే మేడే దినోత్సవాన్ని అన్ని రంగాల కార్మికులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులుచిట్టిమల్ల లింగయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లినర్సింహా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు

# జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ జిల్లా తయారు కావాలి

**-కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,ఎస్పీ డివి శ్రీనివాసరావు.**





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 16 ఏప్రిల్

99 రోజుల ప్రగతి ప్రణాళికలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో రోడ్డు ప్రమాదాల నివారణపై ద్విచక్ర వాహనదారులు, కారు డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం పై పోలీస్-రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలోనే హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ద్వారా ప్రాణదానం చేయవచ్చు అనే నినాదంతో సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జీరో యాక్సిడెంట్ జోన్ గాతీర్చిదిద్దాలని అన్నారు.పోలీస్ రవాణా శాఖ సమన్వయంతో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల జరిగే ప్రాణం నష్టాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా వివరించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని అన్నారు.. మానవ తప్పిదాలవలనే ప్రమాదాలు అధిక సంఖ్యలో మన జిల్లాలో జరుగుతున్నాయని విలువైన నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూ నివేదికల ప్రకారం, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల తరచుగా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రోడ్డు భద్రతా చర్యలను కఠినతరం చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడమే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యం గా ముందుకు పోతున్నామన్నారు మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణ ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అంటే రోడ్డు ప్రమాదాలపై మనకు కనువిప్పు కలగాలన్నారు. హెల్మెట్ సీడ్ బెల్ట్ మన ప్రాణాలకు రక్షణ కవచంలా పనిచేస్తాయన్నారు. చిన్న నిర్లక్ష్యం వలనే ప్రమాదాలు అధికంగా జరుగుతాయన్నారు నేటి సమాజంలో యువత ఎక్కువగా ప్రమాదాలు బారిన పడుతున్నారని కుటుంబంలో కొడుకు ప్రమాదంలో చనిపోయినట్లయితే ఆ తల్లికి గర్భశోకం వెలకట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వాహనదారుడు కూడా నిబంధనలు తప్పనిసరి అన్నారు. ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యం అని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణపై కవితల రూపంలో సభలో వినిపించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రోడ్లపై బాధ్యతగా మెలగాలని రోడ్ల ప్రమాదాల పట్ల చైతన్యం పెంపొందించే విధంగా పోలీస్- రవాణా శాఖ సమన్వయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రమాదాల నివారణ లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు వైద్య శిబిరాన్ని పరిశీలించారు.సురక్షిత ప్రయాణానికి కంటి చూపు ప్రధానం అని పోలీస్, రవాణా శాఖ సమన్వయంతో ఈ అరైవ్ - అలైవ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతంగా కొనసాగుతూ, మంచిగా నిర్వహిస్తున్నారనిఅభినందించారు .వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యలను గుర్తించి, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలన్నారు.కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని,ఈ కార్యక్రమంలో, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్,జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకట స్వామి, డి ఎస్పీ ప్రసన్న కుమార్,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,వైస్ ఛైర్మన్ దొంతి నరేష్ గౌడ్,అధికారులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను 100% సాధించడంలో సెర్ప్ సిబ్బంది కృషి చేయాలి

**-బ్యాంక్ లింకేజీలో అగ్రస్థానం కొనసాగించాలి**
**-స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లా ముందుండాలి**
**-వీ-హబ్ శిక్షణలతో మహిళల ను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి**
**-సెర్ఫ్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-16 ( తెలంగాణ పత్రిక )

స్వశక్తి సంఘాల ఆదాయాభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను 100% సాధించడానికి సెర్ఫ్ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సెర్ఫ్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాల కవరేజ్‌లో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లాను ముందంజలో ఉంచేలా అందరూ కృషి చేయాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్ రుణాల గ్రౌండింగ్ ప్రక్రియను బ్యాంక్ మేనేజర్లతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రుణాల లక్ష్యాలను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో మహిళ శిక్షణల సంస్థ విహబ్ ఆధ్వర్యంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విహబ్ శిక్షణల కోసం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మహిళలను సమీకరించి శిక్షణలకు హాజరయ్యేలా సెర్ప్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బంది అందరూ సమన్వయంతో కృషి చేసి అన్ని అంశాలలో జిల్లాను అగ్రభాగంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.కాలిందిని, అదనపు డి.ఆర్.డి.ఓ బి.రవీందర్, డిపిఎంలు వెంకటరమణ, సంజీవ్, స్త్రీనిధి ఆర్ఎం దుర్గాప్రసాద్, ఏపీఎంలు, స్త్రీనిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించలి





వరంగల్ జిల్లా/గీసుగొండ: ఏప్రిల్ 16,

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం గీసుకొండ మండలం కోనాయిమాకులం రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై, "జయ జయ హే తెలంగాణ" రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో పది ముఖ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల త్వరిత పరిష్కారం, ఆరోగ్యం, "అరైవ్ అలైవ్" ద్వారా సురక్షిత ప్రయాణం, సంక్షేమ పథకాలు, పిల్లల భద్రత సంరక్షణ, డ్రగ్ నియంత్రణ, వ్యవసాయం, విద్య, యువత క్రీడలు, మహిళలు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై జిల్లా సమగ్ర అభివృద్ధికి అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ పది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ, పట్టుదల, ప్రశ్నించే తత్వం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసమే వినియోగించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని, ఎలాంటి సమస్యలు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1800-425-3424 కు సంప్రదించవచ్చని సూచించారు. ఈ నంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి, సంబంధిత ఆసుపత్రుల్లో సిహెచ్ సి వర్ధన్నపేట, నర్సంపేట, ఎంజీఎం) వాయిస్ రికార్డింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. అనవసర ఖర్చులు చేయకుండా, అవసరమైన సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పొందాలని ప్రజలకు సూచించారు.ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, 21 గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం రూ.52.12 లక్షలు



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 16: (తెలంగాణ పత్రిక) :

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ హుండీని గురువారం రోజు గోకుల్ షెడ్ లో లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ మఠం వీరేశం,దేవదాయ శాఖ మెదక్ జిల్లా ఇన్స్ పెక్టర్ రంగారావు తెలిపారు. వారు మాట్లాడుతూ..మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా 56 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 52 లక్షల 12 వేల 171 రూపాయలు, మిశ్రమ బంగారం 000.024.00 గ్రాములు, మిశ్రమ వెండి 000.927.000 గ్రాములు వచ్చిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ సిబ్బంది,పాపన్నపేట పోలీస్ సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు'




కామారెడ్డి, ఏప్రిల్16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి),

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్,సీడీసీ చైర్మన్ ఈర్షదుద్దీన్ కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల్లో రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని, రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్,సీఈఓ విగ్నేష్ గౌడ్,సర్పంచ్ శిరీషరవి,మాజీ విండో చైర్మన్ కమలాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, నాయకులు గంగారెడ్డి, జైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి,డాకయ్య, నర్సారెడ్డి, దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలి

**-మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 16

గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య అన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం మండల సభల ప్రధాన ఉద్దేశమన్నారు. చిన్న శంకరంపేట మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ మాలతీ, ఎంపీడీవో దామోదర్, ఎస్సై నారాయణ గౌడ్ హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక కార్యచరణ సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి పైపురోగతిపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ఎస్ఐ. నారాయణ గౌడ్ మాట్లాడుతూ, అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ రోడ్డు నియమావళి పై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే హాస్పిటల్ లో చేర్పిస్తే..రూ.25వేలు పారితోషికం జిల్లా కలెక్టర్ ఎస్పీల చేతులమీదుగా అందించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చందుర్తిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల సభ

## సిరిసిల్లలోని కలెక్టరేట్ చౌరస్తాలో సీట్ బెల్ట్ పై అవగాహన జిల్లా రవాణా అధికారి :లక్ష్మణ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, తెలంగాణ పత్రిక

అర్రైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తాలో సీట్ బెల్ట్ పై జిల్లా రవాణా శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమం లో జిల్లా పోలీస్ ట్రాఫిక్ అధికారులు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాలుగోన్నారు. మోటారు వాహన తనిఖీ అధికారి మరియు పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ వేసుకొని వాహనాన్ని నడపాలని, లేనిచో ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావని, తద్వారా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా డ్రైవర్ తో పాటు ఇతర సీటులో కూర్చున్న ప్రయాణికులు కూడా తూచా తప్పకుండా సీట్ బెల్ట్ ను ధరించాలని ఎట్టి పరిస్తుతుల్లో మద్యం తాగి వాహనమ్ నడపవద్దని తెలియజేశారు.అదేవిధంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఉత్తమ పౌరులుగా ఉండాలని తెలియజేశారు.వాహనదారులు అందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞను రవాణా శాఖ ఇన్స్పెక్టర్ చేయించారు. సీటు బెల్టు ధరించిన వాహనదారులకు ఔత్సాహికంగా వినూత్న పద్ధతిలో మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృధ్విరాజ్ వర్మా పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీసు ,సిబ్బంది,వాహన దారులు సుమారు 300 మంది వాహనదారులు పాల్గొనడం జరిగింది.

## ఎల్లారెడ్డి హాస్టల్‌లో విషాదం ప్రభుత్వ నిర్లక్ష్యనికి విద్యార్థిని మృతి

-సీఎం వెంటనే బాధ్యత వహించాలి కంచర్ల రవి గౌడ్ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, తెలంగాణ పత్రిక

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి బీసీ బాలికల హాస్టల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రావణి అనే విద్యార్థిని మృతి ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణ అని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. గురువారం సిరిసిల్ల లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని విమర్శించారు.గత 25 నెలల్లో 140 మందికి పైగా విద్యార్థులు మృతి చెందడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా సమీక్షా సమావేశం నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకప్పుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గురుకుల, హాస్టల్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రస్తుతం అదే వ్యవస్థ కూలిపోతుండడం బాధాకరమని అన్నారు.శ్రావణి మృతి పై వెంటనే న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం మరియు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.పేద కుటుంబాల పిల్లలు చదువుకునే హాస్టళ్లలో భద్రత లేకపోవడం దురదృష్టకరమని, తల్లిదండ్రులు ఆశలతో పంపిన పిల్లలు శవాలుగా తిరిగి వస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అరెల్లి వినయ్ కుమార్, సాదు శేఖర్, ఎండి సమీర్, హరీష్, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునికి శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఏప్రిల్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి ఢిల్లీ లోనిపార్లమెంట్ ఆవరణలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుషబ్బీర్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , మంత్రులు సీతక్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి శ్రీహరి , వివేక్, పలువురు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

## చందుర్తిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల సభ

-హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ -16, తెలంగాణ పత్రిక

చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద చందుర్తి మండల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల సభ గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ డ్రోన్, పలువురు లబ్ధిదారులకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కింద 525 మందికి మంజూరు చేయగా, 98 మంది లబ్దిదారుల ఇండ్లు పూర్తి అయ్యాయని, 427 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా 6,688 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఎంపీడీఓ రాధ వివరించారు. కొత్తగా 1,255 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు



అందించామని తెలిపారు. 3,535 మంది రైతులు రైతు రుణమాఫీ పథకం ద్వారా లబ్ధి పొందారని, 10,867 మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందారని ఎంపీడీఓ పేర్కొన్నారు. 7,064 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, 10 మంది రైతులు సన్న బియ్యం వడ్లు పండించడం ద్వారా బోనస్ పొందారని వెల్లడించారు. 6,662 మంది చేయూత పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా 401 స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లింకేజీ ద్వారా లబ్ధి పొందాయని, 831 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. 10,119 మంది



మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందారని వెల్లడించారు.స్టాళ్లను పరిశీలించి.. వ్యవసాయ, ఉద్యానవన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో నీటి కష్టాలు.?

-మాజీ జెడ్పిటిసి పాల్వంచదుర్గ.

-నీటి ఎద్దడి సమాచారానికి చరవాణి ఎత్తని సివిల్ డీజీఎం...?

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16.



సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న అధికారులపై పాల్వంచ దుర్గ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. తీవ్ర ఎండల కారణంగా సింగరేణి మణుగూరు కాలరీస్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభావిత ప్రాంతాలకు సరైన మంచినీటి సరఫరా చేయడంలో సింగరేణి అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు.ప్రస్తుతం ఎండలు మండిపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైందని, కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు ఏ రోజు ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణి డైరెక్టర్ గౌతమ్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో అధికారులకు అందుబాటులో ఉండాల్సి ఉన్నా, మణుగూరులో ఆ ఆదేశాలు అమలులో లేవని ఆమె పేర్కొన్నారు. ప్రైవేట్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయడం లేదని సివిల్ డీజీఎం పై తగు చర్యలు తీసుకోవాలి ,ప్రజా సమస్యలపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఈ పరిస్థితిపై త్వరలోనే సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్, డైరెక్టర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ తెలిపారు. ప్రజలకు తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## అప్రమత్తంగా ఉందాం...ప్రాణాలను కాపాడుకుందాం

-పిల్లల కదలికలపై నిఘా ఉంచాలి:చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న విజ్ఞప్తి

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16



చండూరు మండలంలో వేసవి కాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చండూరు మండల మరియు మున్సిపల్ పరిధిలోని తల్లిదండ్రులు, ప్రజలు తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ఒక ప్రకటనలో కోరారు. ఎండల వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చిన్నపిల్లలు, విద్యార్థులు ఉత్సాహంతో సమీపంలోని బావులు, చెరువులు, కుంటలు మరియు కాలువల్లో ఈత కొట్టడానికి ఆసక్తి చూపుతారని, అయితే తగిన జాగ్రత్తలు లేకపోతే ఈ సరదా కాస్తా విషాదంగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ?ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బావుల్లో లోతు ఎక్కువగా ఉండటం, పూడిక లేదా పాచి పేరుకుపోయి ఉండటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఈత వచ్చు కదా అనే ధీమాతో నీటిలోకి దిగడం ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. పాఠశాలలకు సెలవులు ఉన్న తరుణంలో పిల్లలు ఎవరికీ చెప్పకుండా సమూహాలుగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. కేవలం చల్లదనం కోసం చేసే ప్రయత్నం కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగల్చకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, తమ పిల్లలను ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు పంపకుండా, ఇంటి వద్దే సురక్షితమైన వాతావరణంలో ఉండేలా చూసుకోవాలని ఆయన చండూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నారీశక్తి వందన్‌కు శేరిలింగంపల్లిలో బీజేపీ శక్తివంతమైన పాదయాత్ర. మహిళా రిజర్వేషన్‌కు ఘన మద్దతు







-33% రిజర్వేషన్ బిల్లుతో మహిళలకు గౌరవం ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నేతలు

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లి,ఏప్రిల్16,(తెలంగాణ పత్రిక)

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే “నారీశక్తి వందన్ అధినియం బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నేపథ్యంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. చందానగర్ ఉన్న మియాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ కోసం ఎన్నో ఏళ్లుగా మాటలకే పరిమితమైన రాజకీయాలకు ముగింపు పలుకుతూ, అమలు చేయడానికి ధైర్యం చూపిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. మహిళలను గౌరవించే దేశమే నిజంగా అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారతకు ఇది ఒక కీలక మైలురాయి అని అభిప్రాయపడ్డారు. నారీశక్తి వందన్ అధినియం కేవలం ఒక చట్టం కాదు, కోట్లాది మహిళల ఆశలు, ఆకాంక్షలకు రూపం. ఇది భారత రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది, అని రవికుమార్ యాదవ్ తెలిపారు. ఇప్పటివరకు పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14 శాతమే ఉండేదని, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టమైన దిశను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ బిల్లు ద్వారా లోక్‌సభలో మహిళలకు దాదాపు 273 సీట్లు కేటాయించేలా మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. అలాగే ఎస్ సి, ఎస్ టి, మహిళలకు కూడా రిజర్వేషన్‌లో భాగస్వామ్యం కల్పించేలా చట్టం రూపుదిద్దుకుంటోందని, ఇది 15 సంవత్సరాల పాటు అమలులో ఉండే దీర్ఘకాలిక నిర్ణయం అని పేర్కొన్నారు. మహిళలు చట్టసభల్లో ఎక్కువగా ఉంటే మహిళలపై నేరాల నియంత్రణ, వేగవంతమైన న్యాయం, పోలీస్ వ్యవస్థలో మార్పులు వంటి అంశాల్లో స్పష్టమైన పురోగతి కనిపిస్తుందని జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదే విధంగా, గతంలో మహిళా సాధికారతపై మాటలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఒక గిరిజన మహిళను దేశ రాష్ట్రపతిగా నియమించడం ద్వారా మహిళా గౌరవాన్ని పెంచిన ఘనత కూడా ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. మహిళా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో బేటీ బచావో బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, జనధన్ యోజన, ముద్రా లోన్స్ వంటి పథకాలు మహిళలను ఆర్థిక, సామాజికంగా శక్తివంతం చేస్తున్నాయని నేతలు వివరించారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థినులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సాధికారతే వికసిత్ భారత్ లక్ష్యానికి మార్గం అని నేతలు పునరుద్ఘాటించారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కోటగిరిలో ప్రజా పాలన గ్రామసభ

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16.

కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల మండల అధికారులుతో గ్రామ సర్పంచులతో గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖలపై సర్పంచులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సర్పంచులు గ్రామ ప్రజలు సమన్వయంగా కలిసి గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు నిరంతర ప్రక్రియ రేషన్ కార్డు రానివారు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు ఇంద్రమ్మ ఇల్లు మంజూరైన వారు ఇండ్లను త్వరత గతిలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేస్తూ గ్రామ సర్పంచులు కార్యదర్శులు తొందరగా నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. రైతులు మాట్లాడుతూ





రైతు భరోసా నిధులు ఎకరం రైతుకే వచ్చాయి మిగతా రైతులకు రాలేదని గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు 45 రోజుల్లో మిగతా రైతులకు డబ్బులు ఖాతాలోజమా అయితాన్ని అగ్రికల్చరల్ రాజు అధికారి వారికి తెలియజేశారు. ఎస్సై సునీల్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పింతూ టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలను నడుపుటకు ఇవ్వద్దన్నారు. టూ వీలర్ వాహనదారుడు ఎలిమెంట్ ధరించాలన్నారు శరీర అవయవాలు దెబ్బతిన్నచో వైద్యం ద్వారా సరి చేసుకోవటానికి అవకాశాలు ఉంటాయన్నారు . తలకు బలమైన గాయం అయినచో కోమస్థితిలో వెళ్ళటానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనదారులు ప్రయాణం చేయాలని సూచించారు. ఇంటి కుటుంబ యజమాని ప్రమాదా బారిన పడినప్పుడు కుటుంబం రోడ్డుకు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి వివిధ గ్రామాల సర్పంచులు మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ అధికారి రాజు తహసిల్దార్ గంగాధర్ డాక్టర్ సుప్రియ ఇరిగేషన్ ఏ సత్యనారాయణ మండల వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 3.17 కోట్లు ఆధునిక పరికరాలకు నిధులు మంజూరు**

**-మెదక్ ఆసుపత్రికి ఆధునిక సదుపాయాలు ఎమ్మెల్యే రోహిత్ కృషి**

**-మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజ్.**

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 16 ఏప్రిల్

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు రూ. 3,17,80,979 నిధులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంజూరు చేయించారని వెల్లడించారు. గత ప్రభుత్వాలు చేయలేని విధంగా, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య అందించాలనే సంకల్పంతో ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, ఇతర సదుపాయాల కోసం నిధులు తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి సంక్షేమమే ధ్యేయంగా



ముందుకు సాగుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మెదక్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. పేదలకు విద్య, వైద్యం అందించడంలో మాట నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దొంతి నరేష్ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు గంట. సంపత్, శశాంక్, నాయకులు భూపతి రాజ్, సమీయొద్దీన్, అవారి చంద్ర శేఖర్ ఓమర్ , సిద్ద రాములు, సుమన్, దయసాగర్, బాలరాజు గౌడ్, ఇస్సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16 రెబ్బెన

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన బస్టాండ్ వద్ద మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం రోజున మండల కేంద్రంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి చిత్తరంజన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు వేగ పరిమితులను అతిక్రమించకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని తెలిపారు. వాహనానికి సంబంధించిన అవసరమైన పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో వాహనాల లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఏఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులను అవమానపరిచిన రమేష్ గౌడ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కామారెడ్డి, ఏప్రిల్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనెల 14న కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంపరిధిపేట గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పల్లె రమేష్ గౌడ్ అనే వ్యక్తి వచ్చి అంబేద్కర్ జీవిత చరిత్ర కోసం దళితులకు ఏమైనా సలహాలు సూచనలు ఇస్తారని, భావిస్తే తన వ్యక్తిగత కక్షలుపెట్టుకొని అహంకారపూరితంగా, డబ్బుందనే భావంతో మాట్లాడుతూ అంబేద్కర్ సంఘాలు అడుక్కు తింటున్నయ్ ఇంకా బిచ్చమెత్తుకుంటున్నారనీ మాట్లాడడం సరికాదని కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘాల నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ సంఘాల నాయకులపై నీచమైన మాటలు మాట్లాడినందుకు నిజంగా చాలా భాధేస్తుందన్నారు. బహుజన బిడ్డఅని చెప్పుకునే రమేష్ గౌడ్ ఇంట్లో కనీసం అంబేద్కర్ ఫోటో లేదన్నారు. ఫరీద్ పేట్ లో చాలా ఎదిగిన అంబేద్కర్ సంఘ నాయకులు, ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం నాయకులు చాలామంది ఉన్నారన్నారు. ఇప్పటికైనా నువ్వు తప్పు ఒప్పుకొని అన్ని సంఘాల ముందర బహిరంగ క్షమాపణ చెబితే వదిలేస్తాం అన్నారు. ఈ విషయంలో నీకు సపోర్ట్ చేసిన వాళ్లపైన, నీ పైన ఏఎస్పీ కి ఫిర్యాదు చేసినట్లు అంబేద్కర్ సంఘ నాయకులు పేర్కొన్నారు. నీతో పాటు నీకు సపోర్ట్ గా తిడితే తప్పేముంది, అని మాట్లాడిన ఇద్దరు వ్యక్తులు ముత్తయ్య , గోపాల్ రెడ్డి, మంగళి సురేష్ పైన ఇద్దరిపైన ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు



చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తప్పు తెలుసుకుని బహిరంగ క్షమాపణ చెప్పకపోతే కచ్చితంగా త్వరలో ,మీ ఫరీద్ పేట్ లో ఇల్లు ముట్టడి చేస్తాం.తర్వాత జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తాం.. లేదంటే నీ పల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి తొలగించేంతవరకు కూడా మేము పోరాటం చేస్తాం అని పేర్కొన్నారు.

## పింఛన్ డబ్బుల కోసం వృద్ధురాలి దారుణ హత్య సిరిసిల్లలో నిందితుడు అరెస్ట్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును సిరిసిల్ల పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను డిఎస్పీ నాగేంద్రచారి మీడియా సమావేశంలో వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లాకు చెందిన గడీల రాజు (55) గత 15 సంవత్సరాలుగా సిరిసిల్లలో నివసిస్తూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన అతడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో రాజీవ్ నగర్‌లో ఒంటరిగా నివసిస్తున్న కోన లక్ష్మి (75) అనే వృద్ధురాలి వద్ద పింఛన్ డబ్బులు, బంగారం ఉన్నాయని గమనించి, ఆమెను హత్య చేసి దోచుకోవాలని పథకం వేశాడు. ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఆమె నిద్రిస్తున్న వేళ ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ.2,000 నగదు, రెండు చీరలు తీసుకున్నాడు.అయితే వృద్ధురాలు మేల్కొని కేకలు వేయడంతో భయపడిన నిందితుడు వెంట తెచ్చుకున్న కత్తెరతో ఆమె గొంతు, మెడ భాగంలో విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు.అనంతరం బంగారు పోగులు తీసుకునే ప్రయత్నంలో విఫలమవడంతో ఆమె చెవులను కత్తిరించి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.ఆధారాలు లేకుండా చేసేందుకు రక్తపు మరకలు అంటిన బట్టలను తన ఇంట్లోనే తగలబెట్టాడు. మృతురాలి కుమారుడు కోన వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుండి రూ.2,000 నగదు, హత్యకు ఉపయోగించిన కత్తెర, రెండు చీరలు, బ్యాంకు పాస్‌బుక్కులు, ఆరోగ్యశ్రీ కార్డు, హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్‌ను స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు అధికారులను డిఎస్పీ అభినందించారు.

## వల్లంపట్ల పాఠశాలలో గదులకు తాళాలు.. కేసు నమోదు




ఇల్లంతకుంట ఏప్రిల్ 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మూడు తరగతి గదులు మరియు విద్యార్థుల భోజనశాలకు తాళాలు వేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ సంఘటనకు సంబంధించి గ్రామ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ మరియు ఆమె భర్త కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దోమకొండలో చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో



కామారెడ్డి , ఏప్రిల్16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నరసయ్య శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ మండల ప్రత్యేక అధికారిని జ్యోతి మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.